తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 3 నవంబర్ 2024 | పేజీలు : 20

# రేవంత్ రెడ్డి పూర్తి కాలం సీఎంగా ఉంటారు

- రేవంత్ రెడ్డిని మారుస్తారనే ప్రచారంపై స్పందించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రేవంత్ రెడ్డిని మార్చబోరన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సమస్యలు ఉంటే టీకప్పులో తుపానులా సమసిపోతాయని ఆశాభావం
- త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తాం
- గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తాం



హైదరాబాద్

తెలంగాణలో సీఎం మార్పుపై గతకొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం - మిగతా2లో

# డియర్ ప్రధాని మోదీ గారూ... మేమేం చేశామో చూడండి



- 'ప్రియమైన మోదీ జీ'.. ఎక్స్‌లో సీఎం రేవంత్ సంచలన పోస్ట్
- అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దన్న ఖర్గే
- కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు
- తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం
- నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నాం

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా స్పందించిన సీఎం.. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చేసిన వ్యాఖ్యలపై ధీటైన సమాధానం ఇచ్చారు. కేంద్రం చేసిన అవాస్తవాలపై స్పష్టత ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు సీఎం. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే - మిగతా2లో

## బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి...

- కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ ఏ పార్టీలోనూ లేదన్న టీపీసీసీ చీఫ్
- మోదీ వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేస్తారని ఆగ్రహం
- అయినా రాహుల్ గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారు



# రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- బీఆర్ఎస్ పరీక్షలు నిర్వహిస్తే.. 50వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారు
- బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్లలో 1,16,000 పోస్టులు భర్తీ చేసింది
- నియామకాలపై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం

హైదరాబాద్

రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్లలో 1,16,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. నియామకాలపై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. 50వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారని.. ఈ ఉద్యోగాలు గత ప్రభుత్వంలోనే నోటిఫై చేసి పరీక్షలు నిర్వహించామన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామకపత్రాలు ఇచ్చి తాము ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి హామీ - మిగతా3లో



# రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చారని.. ఈ రోజుకు పదిశాతం కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 2023 డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా అర్హులైన రైతుల్లో సగానికిపైగా ఇంకా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. రూ. 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి.. 11 నెలలయినా అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు నెలా రూ. 2500 ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఆచరణలోకి రాలేదన్నారు. ప్రతి విద్యార్థికి రూ. 5లక్షలతో విద్యా భరోసా కార్డు ఇస్తామన్న హామీ ఇంకా ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి సన్న రకాలకు మాత్రమే పరిమితం చేశారన్నారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం హామీ ఊసేలేదని.. మహిళా విద్యార్థులకు ఎలక్ట్రికల్ వాహనాల హామీ గుర్తు కూడా లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు నెరవేర్చుతామని చెప్పారని.. 300 రోజులు గడిచినా హామీలను నెరవేర్చలేదన్నారు. కొత్త హామీల సంగతి దేవుడెరుగు బీఆర్ఎస్ ప్రారంభించిన రైతుబంధు,




దళితబంధు, బీసీబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, బతుకమ్మ చీరలు, ఇంకా పలు పథకాలన్నీ నిలిచిపోయాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు.

**సీఎం రేవంత్ పాలన పట్టాలు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంది? : హరీశ్‌రావు**

బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యుల నిరసన సెగలు చల్లారకముందే ఇప్పుడు హోంగార్డుల భార్యలు ఆందోళనలకు దిగారు. తమ సమస్యలను పరిష్కారం కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ వద్ద వద్ద నిరసన దీక్ష చేపట్టారు. హోంగార్డుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని.. జీతాలను సరైన సమయానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు హోంగార్డుల భార్యలను అరెస్టు చేసి తరలించారు. ఈ క్రమంలో ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న టీజీఎస్పీ పోలీసుల భార్యలు రోడ్డెక్కితే, నేడు హోంగార్డుల భార్యలు రోడ్డెక్కారని హరీశ్‌రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నరని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పోలీసుల ఆందోళనలతో పాటు శాంతి భద్రతలు అడుగంటిన దృశ్యాలే కనిపిస్తున్నాయని అన్నారు. హోం మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన పట్టాలు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు.

# రేవంత్ రెడ్డి పూర్తి కాలం సీఎంగా ఉంటారు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను పంపిస్తాయన్నారు.

తమ ప్రభుత్వం మరో నాలుగేళ్లకు పైగా అధికారంలో



ఉంటుందన్నారు. ఈ టర్మ్ రేవంత్ రెడ్డి పూర్తికాలం సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు. ఏదో మాట్లాడాలనే ఉద్దేశంతోనే ప్రతిపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ఒకవేళ తమ పార్టీలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే టీ కప్పులో తుపానులా సమసిపోతాయన్నారు.

త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని వెల్లడించారు. నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను లబ్ధిదారుడికి అందిస్తామన్నారు. తొలుత సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యతను ఇస్తామని, ఆ తర్వాత ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరై... ప్రారంభించిన ఇళ్లకు సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను పంపిస్తాయని తెలిపారు.

ఈ నెలాఖరుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి కాగానే ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుకను ఉచితంగా ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర గృహ నిర్మాణ స్కీంను అనుసరిస్తామని, ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి తాము అంగీకరించినట్లు చెప్పారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు జరుపుతామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజకు కేంద్రమంత్రులను ఆహ్వానిస్తామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానిస్తామన్నారు. రానున్న నాలుగేళ్ల కాలంలో 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సంక్రాంతి పండుగకు ముందే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

## ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్

**అనంతనాగ్:** ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా అనంతనాగ్‌లోని లార్నూ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు శనివారంనాడు మట్టుబెట్టాయి. అనంతనాగ్ ఆర్మీ జవాన్ హిలాల్ అహ్మద్ భట్ హత్య ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్టు గుర్తించారు. భట్ గత అక్టోబర్ మొదటి వారంలో అపహరణకు గురయ్యాడు. ఆ తర్వాత బుల్లెట్లతో ఛిద్రమైన అతని మృతదేహాన్ని బలగాలు కనుగొన్నాయి. కాగా, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు ఇండియన్ ఆర్మీ ధ్రువీకరించింది. హల్కాన్ గలిలో ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేశాయని, ఇది గమనించిన ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బలగాలు తీవ్రంగా ప్రతిఘటించాయని తెలిపింది. ఇద్దరు ఉగ్రవాదులను సమర్ధవంతంగా మన బలగాలు మట్టుబెట్టాయని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది. కాల్పుల్లో హతమైన ఉగ్రవాదుల్లో ఒకరిని విదేశీయుడిగా, ఒకరిని స్థానికుడిగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయనే దానిని ఇంకా నిర్ధారించాల్సి ఉందని చెప్పారు.

**శ్రీనగర్‌లో మరో ఎన్‌కౌంటర్.. 30 నెలల తర్వాత**

అనంతనాగ్‌లో ఎన్‌కౌంటర్ జరిగిన గంట తరువాత శ్రీనగర్ సిటీలోనూ అదే తరహా ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బలగాల ఉచ్చులో ఇద్దరు ఉగ్రవాదులు చిక్కుకున్నట్టు తాజా సమాచారం.

## బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి

బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆ పార్టీలో దక్కుతున్న గౌరవం ఏమిటో ఆలోచించాలని... బీజేపీ కార్యాలయంలో ఆయనకు కనీసం కుర్చీ కూడా లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయనకు పార్టీ కార్యాలయంలో కనీసం స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ... ఇతర ఏ పార్టీలోనూ లేదన్నారు. బీజేపీలో అంతకంటే లేదని వ్యాఖ్యానించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని మోదీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయరని, కానీ తమ పార్టీపై విమర్శలు చేస్తారని మండిపడ్డారు. విమర్శలను రాహుల్ గాంధీ మాత్రం పాజిటివ్‌గా తీసుకుంటారన్నారు. సీఎం మారుతారన్న మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా సాగుతుందన్నారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కులగణన విషయంలో రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ప్రజలను వంచించారని... అందుకే తమకు అధికారం కట్టబెట్టారన్నారు. తమ సీఎం, మంత్రులు, పార్టీ నేతలు... ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పని చేస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 5న జరిగే పీసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొంటారని తెలిపారు.

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**-పరిగి ఎంపీడీవో ఎం.ఏ కరీం**



**పరిగి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):**

నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఎం.ఏ కరీం పరిగి మండలం రాఘవపూర్ గ్రామ వాటర్ మెన్ ను హెచ్చరించారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామన్న వార్తకు స్పందించిన ఆయన శనివారం గ్రామాన్ని సందర్శించారు. ఇంటింటికి తిరిగి నీటి సమస్య గురించి తెలుసుకున్నారు. ఎత్తు ప్రాంతంలో నీరు సమృద్ధిగా సరఫరా అవుతున్నా.. గ్రామానికి కింది భాగంలో ఎందుకు సరఫరా కావడం లేదని వాటర్ మెన్ ను ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి ఇంటి నల్లాను పరిశీలించి అన్ ఆఫ్ సిస్టం లేని వాటికి ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శి మౌనికను ఆదేశించారు. ఎవరైనా చెర్రలు తీసినట్లు తెలిస్తే జరిమానాలు విధించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైబు సుభాని దర్గా ఉత్సవాలు

**-దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాంద్ పాషా**





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 2 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామంలో దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నయాబ్ స్వామి చాంద్ పాషా గ్యారీమ్ నెలవంక సందర్భంగా మైబు సుభాని దర్గా దగ్గర దర్గా గంధం ఉత్సవాలు మత పెద్దల ఆధ్వర్యంలో అంగ రంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైబు సుభాని దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నయాబ్ స్వామి చాంద్ పాషా మాట్లాడుతూ అల్లా,ఖురాన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉంచి ఆయురారోగ్యాలతో ఉండేలా వారి యొక్క కోరికలను తీర్చాలని దర్గాకు వేడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, నయాబ్ స్వామి, లాలూపాషా, హాజీ, ఖాజా, ముజ్జు, సాయి, మహిళలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# హెూంగార్డ్స్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ లో భాగమే






**- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02(ప్రజా జ్యోతి):**

హెూంగార్డ్స్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్లో భాగమేనని జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా హెూం గార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముందుగా హెూంగార్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం మాట్లాడారు. హెూంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ కుటుంబం లో భాగమే. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ,క్రమశిక్షణతో మెలగాలని, తమ పనిచేసే చోట్లలో అంకిత భావం తో పని చేయాలనీ సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ప్రతి అధికారి పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయం తో కలసి పని చేసినప్పుడే జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుందన్నారు. ఎవరు కూడ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడు పేరు వచ్చే విధంగా ప్రవర్తించ వద్దన్నారు. హెూంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడ వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి మరియు ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలిపారు. హెూంగార్డ్స్ అధికారులు తమ సమస్యలకు సమబంధించిన మెమోరాండంను జిల్లా ఎస్పీ కి అందించారు. కార్యక్రమంలో ఆర్ ఐ డేవిడ్, జిల్లా హెూంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హెూంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గానుగాపూర్ లో దత్తాత్రేయ స్వామి దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**మోమిన్ పెట్ నవంబర్2 (ప్రజా జ్యోతి)**

గంగాపూర్ దత్తాత్రేయ స్వామి దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేమారెడ్డి సొసైటీ మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం ఎంకేపల్లి వెంకట్ రెడ్డి చిటిగిద్ద బుచ్చిరెడ్డి దీపావళి సందర్భంగా గానుగాపూర్ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు గురువారం వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి వచ్చారు శనివారం గాణ్గాపూర్ వెళ్లి గంగానదిలో స్నానం చేసి వారి యొక్క మొక్కలను తీర్చుకున్నారు నవగ్రహాల చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారిని వేడుకున్నారు గానుగాపూర్ లో ప్రత్యేక ంగా దేవస్థానం పెళ్లి దర్శించుకున్న భక్తులకు ఆయురారోగ్యాలు కలిగి అష్టైశ్వర్యాలు కలిగి ఉంటారని ఆ యొక్క స్వామివారి అనుగ్రహం పొందిన వారికి కుటుంబ సభ్యులు అందరూ బాగుపడతారని ఏవైనా భూతపిచాచ వంటి రోగాలు ఉన్నవారికి ఆ స్వామి దర్శనం దర్శించుకున్న భక్తులకు తొలగిపోతాయని భావిస్తారు దత్తాత్రేయ స్వామికి ప్రతి పౌర్ణమి రోజున దర్శించుకున్న వారికి ప్రతి ఐదు పునాలకు వెళ్లిన వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయని నమ్మకం ఒక భక్తులు కొలుస్తారు అన్నప్రసాదాలను స్వీకరించి తిరిగి ప్రయాణాన్ని కొనసాగించారు



# సీనియర్ బిజెపి నాయకుడికి దక్కిన అరుదైన గౌరవం

**కులకచ్చర్ల మండల నవంబర్ 2 ప్రజా జ్యోతి**



టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు గా ఘనపూర్ వెంకటయ్య ఈ సందర్భంగా గణపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి చేసిన సేవకు దక్కిన గౌరవంగా భావిస్తా అని అన్నారు, అదేవిధంగా సహకరించిన రాష్ట్ర,జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అన్నారు .కులకచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన మాజీ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఘణపూర్ వెంకటయ్య గౌడ్ గారికి టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమితులైన సందర్భంగా వారిని కులకచర్ల బిజెపి కార్యాలయంలో ఘనంగా సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ సంగ్యం లక్ష్మయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏదుల సంతోష్ గౌడ్,మాజీ ఉపా సర్పంచ్ గుంటి సాయన్న, వేపురి యాదయ్య, బిజెపి యువ నాయకులు అల్లం చింటూ, పర్సాపురం శివ కళ్యాణ్, ఏదుల శివ కుమార్, కమ్మరి జస్వంత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవి విరమణ వయస్సుకే గాని మనస్సుకు కాదు






**- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం,అశోక్**

ధారూర్ నవంబర్ 02(ప్రజా జ్యోతి)

పదవి విరమణ వయస్సుకే గాని మనస్సుకు కాదని నాగసముందర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం,అశోక్ అన్నారు.శుక్రవారం నాడు మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి,మోహన్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం,అశోక్ ఉపాధ్యాయులు బి, యాదమ్మ, జి, అరుణ, బి, శాంతమ్మ, ఎం, సరిత, కే, అరుణ, నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిలుగా పలువురు పాల్గొని మాట్లాడారు. ఏ ఉపాధ్యాయులైన వారి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని, ప్రాంతంలో విద్యా సేవలో మూడున్నర సంవత్సరాల పాటు దశాబ్దాల పాటు విద్యాసేవలో విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అభినందించారు. 27 సంవత్సరాల పాటు వారు విద్యా సేవలో నిమగ్నమై వందలాదిగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక వారి పుత్రికలను ఉన్నత ఉద్యోగులుగా ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దడం వారి క్రమశిక్షణా జీవితానికి నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో పెద్దముల్ జడ్పిటిసి దారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె, హనుమంత్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కె.వేణు గోపాల్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, పిఆర్టియు వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు శివకుమార్, పిఆర్టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, బంటారం మండల ఎంపిటిసిల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యాదమ్మ, పదవి విరమణ ప్రధానోపాధ్యాయులు పి.మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి.

ధారూర్ నవంబర్ 02(ప్రజా జ్యోతి)



మండల పరిధిలోని నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సనా బేగం మండల,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయిలో జరిగే అండర్ 14 కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.దీంతో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు సనా బేగం ను అభినందించారు.

# రామాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్ నవంబర్ 02 (ప్రజాజ్యోతి)

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ క్రోధనామ సంవత్సరం కార్తీకమాసాన్ని పురస్కరించుకొని శనివారం పాఠ్యమి రోజున రామాలయంలో ప్రత్యేక కార్తీక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదరాజన్ అయ్యంగార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పరమశివునికి వేదమంత్రో చరణాల మధ్య పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు, సామూహిక దీపారాధనలు నిర్వహించి ప్రదోషకాలంలో సామూహిక ఆకాశ దీనోత్సవం, ధ్వజస్తంభం, శివాలయం, తులసి మాతకు, జంట నాగుల స్వాముల వారికి, బిల్వ వృక్షం చుట్టూ ప్రధక్షణలు నిర్వహించారు. అనంతరం సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందడై శ్రీనివాసచార్యులు, అర్థం రవీందర్, మల్లేష్, పుల్లయ్య, నంద కిషోర్, చెన్నయ్య, మన్యపు రెడ్డి, శ్రీను, శివ, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# పాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు



నాగర్ కర్నూల్ నవంబర్ 02 (ప్రజాజ్యోతి)

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన అలవేల్మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కార్తీక పాద్యమి శనివారం నాడు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 43 కుటుంబాలచే నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు.అనంతరం స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.వ్రతాలలో పాల్గొన్న భక్తులందరికి శ్రీ బాలాజీ అన్న ప్రసాద కమిటీ వారిచే అన్న ప్రసాద వితరణ సామూహికంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్. రంగారావు, అర్చకులు కొరవిజయంత్,శుక్లా, చక్రపాణి, సిబ్బంది శివకుమార్, బాలయ్య భక్తులు పాల్గొన్నారు.

# సదరు ఉత్సవాలపై హర్షం వ్యక్తం చేసిన యాదవులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్02:



సదరు ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం పై యాదవులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవులు పవిత్రంగా నిర్వహించే సదరు ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల యాదవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం నాడు మద్దూరు మండల కేంద్రంలో యాదవ సంఘం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకుడు నాగులు యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సదరుత్సవాలను అధికారికంగా చేయాలని కోరుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని మొన్న హైదరాబాద్లో జరిగిన సదరు ఉత్సవాల సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది వెంటనే సదరు ఉత్సవాలను అధికారికంగా జరపాలని ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వానికి యాదవులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ప్రతి గ్రామంలో నిర్వహించే సదరు ఉత్సవాలను అధికారికంగా చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గీతాంజలి వెంకటయ్య యాదవ్, యాదగిరి పటేల్, బస్వరాజ యాదవ్, పకీరప్ప యాదవ్, గొల్ల వెంకటయ్య యాదవ్, కనకప్ప యాదవ్, నిమ్మలి శ్రీనివాస్ యాదవ,నర్సింలు యాదవ్,హనుమంతు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎక్సైజ్ అధికారికి రాచాల సన్మానం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 02( ప్రజా జ్యోతి ):



వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాస్ ను బిసి పొలి టికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శనివారం సన్మానించారు. వనపర్తి ఎక్సైజ్ అధికారిగా పనిచేసిన ప్రభు వినయ్ అవినీతి అక్రమాలకు పాల్పడటంతో ఇటీవలే ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసి అయన స్థానంలో బి. శ్రీనివాస్ గారిని నియమించారు. ఈ సందర్భంగా జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, మధు గౌడ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, సాయిబాబ, మ్యాదరి రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ బాధితురాలు నస్రీన్ బేగం మృతి



నాగర్ కర్నూల్ (టౌన్) నవంబర్ 02 (ప్రజాజ్యోతి)

అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు వసూలు చేసి తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన చోటేమియా (జహీర్)బాధితురాలు తెలకపల్లి మండలం నడిగడ్డకు చెందిన నస్రీన్ బేగం గత కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది.నస్రిన్ బేగం మృత దేహాన్ని నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిఆర్ఎస్ పార్టీ ఆదివారం పర్యటన వివరాలు

(ప్రజా జ్యోతి)వంగూరు నవంబర్ 3



బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు ఆదివారం పర్యటన వివరాలు మధ్యాహ్నం 01:30 గంటలకు అచ్చంపేట పట్టణంలోని బికె ప్యాలెస్ లో టీచర్ తిరుపతయ్య కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4:00 గంటలకు లింగాల మండలం క్యాంపు రాయవరం గ్రామం. సాయంత్రం 5:30 గంటలకు వంగూర్ మండలం అన్నారం గ్రామం. పలు శుభకార్యాలు మరియు ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారు. కావున ఆయా మండలాల పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనగలరు.

## ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసమే సమగ్ర సర్వే

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

కల్వకుర్తి, నవంబర్ 02 ( ప్రజా జ్యోతి ) :

ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం సమగ్ర కుటుంబ సర్వే అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక ఆర్థిక సర్వే మనందరి భవిష్యత్తుకు సంబంధించిందని, ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించాలన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలనేదే రాహుల్ గాంధీ ఆశయం అని కులగణన ద్వారా దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ చేపట్టే ఈ సర్వే వలన ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులైన ఎస్సీ ఎస్టీ పౌరుల, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ అవకాశాలను కల్పించి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో 56 అంశాలు, కొన్ని సబ్ అంశాలు ఉన్నాయని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ఈ నెల 6 నుండి 30 వరకు ఉంటుందని 85 వేల మంది ప్రభుత్వ సిబ్బంది సర్వేలో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్డ్ మెంబర్ రాగూర్ బాలాజీ సింగ్, పిసిసి నాయకులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,ఆనంద్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు మల్లెపల్లి జగన్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు,మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు గోరటి శీను, ఎజాస్, నాయకులు కొమ్మ గోని రవి గౌడ్,జమ్ముల శ్రీకాంత్,సంతోష్ యాదవ్ పలుస జంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రేష్మ బేగం,తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**-రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలోనే చేపల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి):

రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మత్స్య సంపదతో కోస్తా ఆంధ్రను తలపిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని పెద్ద చెరువులో నారాయణపేట జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు 100% రాయితీపై అందజేసినటువంటి 40 వేల పిల్లలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మత్స్యకారులతో కలసి చెరువులో చేప పిల్లలను వదిలారు. మక్తల్ పెద్ద చెరువుకు 80 వేల చేప పిల్లలకు గాను రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీపై 50 పర్సెంట్ మాత్రమే అంటే 40 వేల చేప పిల్లలను అందజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మత్స్యకారులు, మత్స్యశాఖ అధికారులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి చేప పిల్లలను ఉత్పత్తి చేసే పారిశ్రామదారులకు 97 కోట్ల రూపాయలు అందించకపోవడంతో టెండర్ దారులు ముందుకు రాకపోవడంతో ఈసారి చేప పిల్లలను వదిలేందుకు ఆలస్యం అయిందని రాబోయే రోజుల్లో మన ప్రాంతంలోనే చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో చేప పిల్లలను వదిలేటట్టు చేసి మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలంటే ఈ ప్రాంతంలోని సంగంబండ, భూత్పూర్, మక్తల్, ఊట్కూరు పెద్ద చెరువులతో నారాయణపేట జయమ్మచెరువులలో ముదిరాజ్ మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తే ముదిరాజ్ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చందే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంతాలలో మత్స్య సంపదను పెంపొందించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగిందని సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ముదిరాజ్ మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఇదివరకే మాట ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఉన్న ముదిరాజుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముదిరాజ్ కుటుంబాల అభివృద్ధి చెందినందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహులు,మక్తల్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్,డైరెక్టర్లు తిరుపతి నరసింహులు,వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి అంజయ్య ఆచారి,చందాపురం చంద్రశేఖర్,కర్నే గోపి, వర్కు ఆంజనేయులు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ ఏ.రహిమాన్, సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, మత్స్య సహకారం సంఘం సభ్యులు బుజ్జప్ప, బాలప్ప, మూర్తి, తిరుపతి వెంకటేష్, పృథ్వీరాజ్, ల్యాబ్ మూర్తి, శివరామ రాజు,కర్ని నరసింహ, గుడిగండ్ల రమేష్, రవికుమార్, నాగరాజు, గోవర్ధన్ తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**-రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్02:

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని,ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు.సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్,ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని,కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని,రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని,వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని,ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డి.ఆర్. డి. ఎ. మొఘలాప్ప, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల శీతలీకరణ కేంద్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ
- పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ గా దొడ్ల నర్సయ్య యాదవ్ ప్రమాణం స్వీకరణ



నాగర్ కర్నూల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి (ప్రతినిధి)

అచ్చంపేట పాల సితారీకరణ విజయ డైరీ కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా పాడి రైతులు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం పాల సీతలీకరణ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హాజరై, దొడ్ల నరసయ్య యాదవ్ కు చైర్మన్ గా ప్రమాణస్వీకారం గావించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త కు కూడా పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి అచ్చంపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో నన్ను గెలిపించారని ఎమ్మెల్యే వివరించారు. కాబట్టి ప్రతి కార్యకర్తకు వారి యొక్క ఆర్థిక అభివృద్ధి తోడ్పాటు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారురైతులు ప్రజలందరూ కూడా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి విజయ డైరీ కేంద్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమవంతుగా భాగస్వాములై అచ్చంపేట కేంద్రంలో ఉన్నటువంటి పాల శతదీకరణ కేంద్రాన్ని పాడి రైతులందరూ దిగుబడి సాధించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు వివిధ విభాగాల చైర్మన్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం





-అధికారులపై ఎంపిపి ఆగ్రహం

నాగర్ కర్నూల్ నవంబర్ 02 (ప్రజా జ్యోతి):

ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శనివారం సదాసీదాగా సాగింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సత్తవరం నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామపంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, ఉపాధి, హరితహారం, నాటిన మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివిధ అంశాలపై సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు.గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న పంటలకు సాగునీరు ఇవ్వడంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షుడు సత్తవరం నరసింహారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు డి ఈ రవీందర్ మాట్లాడుతుండగా ఎంపీపీ నరసింహారెడ్డి కలుగజేసుకొని గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న పంటలకు సాగునీరు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు.యాసంగి సీజన్ ప్రారంభమైనందున తక్షణమే కే ఎల్ ఐ ప్రాజెక్టు ద్వారా రైతులు సాగు చేసుకున్న పంటలకు నీళ్ల ఇవ్వాలని లేనిపక్షంలో రైతులు ఆగ్రహానికి గురి అవుతారని అన్నారు. అదేవిధంగా గ్రామాలకు తాగునీరు అందించే మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ నీటిని గ్రామాలకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు,ఎంపీడీవో కోటేశ్వర్, ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

-నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

రాయపోల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి.

సీఎం సహాయనిధి, ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు వరం వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన అబ్బ గౌని ఆంజనేయులు గౌడ్ కు రూ.2 లక్షల 50 వేలు విలువ గల ఎల్ ఓ సి సీఎం సహాయనిధి చెక్కును తొగుట లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయులు గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎల్ఓసి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైద్య ఆరోగ్యం కు పెద్దపీట వేస్తుందని, గత తెరాస ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతికి పాల్పడిందని విమర్శించారు. మాది ప్రజా ప్రభుత్వమని, మా దృష్టికి వచ్చిన ఎల్ఓసిలు గాని, సీఎంఆర్ఎఫ్ చెక్కులు గాని ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ సహాయ సహకారాల తో బాధితులకు తక్షణమే ఆలస్యం లేకుండా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మిద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారు లాలు, నాయకులు బ్యాగరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ రెడ్డి, తొగుట మాజీ ఎంపీపీ గందారి నరేందర్ రెడ్డి, లక్కిరెడ్డి నవీన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, కిష్టయ్య, హర్షద్, భూపతి గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ శాఖలో వినియోగదారుల దినోత్సవం

నాగర్ కర్నూల్ (టౌన్) నవంబర్ 02 (ప్రజాజ్యోతి)

నేడు నాగర్ కర్నూల్ జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను, ఫిర్యాదులను, అభిప్రాయాలను, తెలుపవచ్చు అని ఆయన కోరారు.

## కలిసి కట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలి

-సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు



నాగర్ కర్నూల్ నవంబర్ 02:(ప్రజాజ్యోతి):

కలిసి కట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు అన్నారు. శనివారం బిజిన పల్లి మండలం సెల్కిల్ పేట, నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి, బొందలపల్లితో పాటు నాగర్ కర్నూల్ పట్టణంలో సగర సంగం కమిటీలను అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అల్లం రాముడు, తిరుపతయ్య బాలయ్య, కొమ్ముల శీను, జానకి రాములు, చిలుక పర్వతయ్య, సూరంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం.

-తొగుట సిఐ లతీఫ్

-రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి



రాయపోల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి.

నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయంలో గౌడ కులస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వందమంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరా ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. మండలంలో దేవాలయాల్లో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో దొంగలను గుర్తించడానికి గౌడ కులస్తులందరికీ సీసీ కెమెరాలు పై అవగాహన కల్పించి దేవాలయంలో 6 సీసీ కెమెరాలును ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రజలు గ్రామాలలో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, గౌడ సంఘం అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు గౌడ్, డైరెక్టర్లు యాదగిరి గౌడ్, బాలరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఎంహెచ్ఓ ను కలిసిన H1 యూనియన్ నేతలు



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**

సిద్దిపేట  నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ని శనివారం తెలంగాణ మెడికల్ అండ్  పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్( హెచ్ వన్) యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓని శాలువాతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలపారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లు రవీందర్ రెడ్డి, లింగమూర్తి యూనియన్ నాయకులు హెల్త్ అసిస్టెంట్ లు,లింగం గౌడ్, రాజ్ కుమార్,మల్లేశం లు పాల్గొన్నారు.

## బీసీ కుల గణ సర్వేను విజయవంతం చేయాలి



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన బిసి కుల గణ సర్వేను విజయవంతం చేయాలనిడీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి పూజల హరికృష్ణ చేరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు .  సిద్ధిపేటలోని డిసిసి కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగన సర్వేలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వార్డు అధికారులతో కలిసి సర్వేలో పాల్గొనాలని అన్నారు. బీసీ కుల గణ సర్వే ద్వారా బీసీలు అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి గారు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగన సర్వే ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.  బీసీ కులాలపై వారి కులవృత్తులు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అనేక అంశాలపై సర్వే ద్వారా తెలుస్తుందని అన్నారు. గతంలో బీసీ కులగనకు ఎన్నో కమిషన్ వేసిన ఫలితం శూన్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో సీఎం రేవంత్ రెడ్డి గారు ఆలోచించి సాహొసపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో  జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డైట్ మెస్ ఛార్జీలు పెంచింది 10 శాతం కానీ 40 శాతం పెంచినట్లు తప్పుడు ప్రచారం

**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి:**

డైట్/మెస్ ఛార్జీలు 40 శాతం పెంపు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు బిఆర్ఎస్ యువజన నాయకులు సామల్ల సాయిప్రేమ్ శనివారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ  2023 జూలై నెలలో మెస్ చార్జీలు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెంచింది అన్నారు.2017 నాటి ఛార్జీలు చూపిస్తూ 40 శాతం పెంచినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు.డైట్/మెస్ ఛార్జీలు పెంచింది 10 శాతం కానీ 40 శాతం పెంచినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు

# పోరాటాల ఫలితంగా సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు డైట్ ,కాస్మోటిక్ చార్జిల పెంపు





**-బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**రాయపోల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి**

డిబిఎఫ్ తో పాటు దళిత,బిసి,విద్యార్థి సంఘాల పోరాటం ప్రయత్నాలతో హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు డైట్ కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు శనివారంనాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా పి శంకర్ మాట్లాడుతూ  గత ప్రభుత్వం  డైట్,మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చెసి విద్యార్థులకు అన్యాయం చెసిందన్నారు.డైట్ చార్జీలు బాలికలకు మరియు బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు  ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంచారని వివరించారు. కాస్మొటిక్ చార్జీలు బాలికలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275లకు  బాలురకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు ,8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచుతూ 10 రొజులలో అమలులొకి తీసుక రావాలని అదేశించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ విటిని పకడ్బందిగా అమలుచేసి విద్యార్థుల జీవితాలలో వెలుగులు  డైట్,మెస్ చార్జీలను పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అద్దె భవనాలలో నడిపిస్తున్న పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు రాచకొండ వెంకటేశం, డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జర్నలిస్ట్ పుట్ట రాజు,జామాత్ ఇస్లామిక్ అర్గనైజర్ కాశీం,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,తూర్పు యాదగిరి,రాచకొండ రవి,జెగ్గ కిషన్,సత్యనారయణ,మంద స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాష్ సంజీవ్  తదితరులు పాల్గొన్నారు

## అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతి వెలిగించడమే దమ్మ దీపావళి

**- రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు**

**రాయపోల్  నవంబర్ 2 ప్రజా జ్యోతి**




మానవ జీవితంలో చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి వెలుతురు అనే జ్ఞాన జ్యోతిని వెలిగించడమే దమ్మా దీపావళి జ్ఞాన దీపావళి అంటారని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో దమ్మ దీపావళి వేడుకలు నిర్వహించారు. జ్ఞాన దీపావళి వేడుకలలో ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కోశాధికారి మహమ్మద్ ఉమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి అంటేనే దీపాల వరుస. చుట్టూ ఉన్న చీకటిని ప్రాలదొలి వెలుతురును నింపడానికి సంకేతంగా దీపావళి పండుగను నిర్వహిస్తారు. ఆరో శతాబ్దంలో సిద్ధార్థుడు జ్ఞానవంతుడిగామారి బుద్ధుడుగా అవతరించిన తర్వాత కపిలవస్తు నగరానికి తన శిష్యులతో తిరిగి వచ్చే రోజు దారి పొడవున దీపాలు వెలిగించి స్వాగతం పలుకుతారు. ఆ రోజు నుంచి దీపావళి పండుగను నిర్వహిస్తున్నారు. జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే వ్యక్తి వస్తున్నాడని తన స్వంత రాజ్య ప్రజలు దీపాలు పెట్టి స్వాగతం పలికిన రోజు దీపావళి. అందుకే ఆ రాజ్యం బుద్ధుడు వచ్చిన రోజును దీపాల వరుస పండుగ జరుపుకొని రాజ్య ప్రజలందరూ బుద్ధుడు చెప్పిన జ్ఞాన బోధ విని బౌద్ధాన్ని స్వీకరించిన రోజుని అన్నారు. చీకటి అజ్ఞానం నుంచి వెలుగు జ్ఞానంకి మారిన రోజు కార్తీక పౌర్ణమి రోజు బౌద్ధ దేశాలు సైన్టిఫిక్ బుద్ధ డే గా జరుపుకుంటాయన్నారు. బౌద్ధం ప్రకారం దుఃఖం అంటే పేదరికం, అణిచివేత, మూఢనమ్మకాలు, అజ్ఞానం నుంచి విముక్తిని చెయ్యడం అని అర్థం.ఈ దీపావళి అనేది పాళీ భాష పదం. దీపావళి రోజున బుద్ధుడు విస్తృతంగా జ్ఞాన బోధ చేశాడు.

## అక్రమ రవాణా ఇసుక పట్టివేత

**కోహెడ నవంబర్. 02 (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో.. అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు, కోహెడ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన 1).TS-36-7165 చొప్పరి లింగం తండ్రి రాజయ్య, 2).TS-36-2374 రాయవేని కుమార్ తండ్రి శ్రీనివాస్ ఇరువురిపై, కేస్ నమోదు చేసినట్లు ఎస్.ఐ అభిలాష్ తెలిపారు.

# బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామంలో గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి కమ్యూనిటీ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు



రాయపోల్ నవంబర్ 2 ప్రజా జ్యోతి

బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామంలో గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు

శనివారం సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా పోలీస్ డిపార్ట్మెంట్ తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చు, లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. ఈ రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. కాలనీలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే %చీజ౯ా%. పోర్టల్ (%www.cybercrime.gov.in%) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ, పీజీ అడ్మిషన్ల ప్రక్రియ గడువు పొడిగింపు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ (CBCS) నూతనంగా అడ్మిషన్ గడువు పొడిగించినట్లు సిద్దిపేట అంబేడ్కర్ రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏం శ్రద్ధానందం తెలిపారు. ఈ నెల 15వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ పొందవచ్చు అన్నారు. https://www .braouonline.in వైట్ సెట్ లో అడ్మిషన్ పొందవచ్చు అన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



చిన్నకోడూరు ప్రజాజ్యోతి:

శనివారం పెద్దకోడూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కీ.శె కత్తివార్ చందు గౌడ్ 8వ వర్ధంతి జ్ఞాపకార్థంగా కత్తీవార్ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశ్శాల విద్యార్థులకు ప్లేట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు ముత్తి మహేశ్ గౌడ్ అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్



**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

తొగుట నవంబర్02 (ప్రజా జ్యోతి ) :

యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్ ఉత్సవమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలంలోని కాన్గల్ లో జరిగిన సదర్ ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ తర్వాత సదర్ ఉత్సవం ను గతంలో జంట నగరాల్లో ఘనంగా జరుపుకునే వారని, నేడు గ్రామాల్లో జరుపుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గం లో సదర్ జరుపుకుంటున్న రెండో గ్రామం గా కాన్గల్ నిలిచిందని ఏర్పాటు చేసిన యాదవ సోదరులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో యాదవ సంఘం నిర్వాహకులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, నాయకులు ముడికే కనకయ్య, స్వామి, గణేష్, బాలరాజు,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# బాధితుడికీ ఎల్ ఓ సి అందజేత



జహీరాబాద్,నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం జహీరాబాద్ మండలం తూంకుంట గ్రామానికి చెందిన జీవన్ అనారోగ్య సమస్య రావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం (యాభై వేల రూపాయలు) ఖర్చు వస్తుంది అని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి ని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖమంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ మరియు రోడ్లు భవనాల శాఖమంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితుడు జీవన్ కి ముఖ్య మంత్రి సహాయనిధి కింద యాభై వేల రూపాయల ఎల్ ఓ సి విడుదల చేయించారు. ఈ ఎల్ఓసి ని జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు జీవన్ కీ అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, తూంకుంట గ్రామ మాజీ సర్పంచ్ రాజు, మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి



-ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

దీపావళి పర్వదినాన్ని పురస్క రించుకుని జహీరాబాద్ శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండగ శు భాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక హోటల్ అతిథి ఇన్ లో దీపావళి పూజ కార్యక్రమం లో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్ ఎస్సీ డెవలప్ మెంట్ మాజీ ఛైర్మన్ నరోత్తంతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగు నిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదిన వేడుకను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని కోరారు. ప్రధానంగా భారతదేశంలో జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగలో ఒకటని చెప్పారు. దీపావళి ఆనందం విజయంతో పాటు సామ్రాజ్యాన్ని గుర్తు చేసే పండుగ అని అభివర్ణించారు. హిందూ పురాణాల ప్రకారం నాడు 14 సంవత్సరాల ప్రవాసం తర్వాత రాముడు అయోధ్యకు తిరిగి వచ్చాడనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. ఈ ప్రవాస కాలంలో అతను రాక్షసులతోను లంక యొక్క శక్తివంత పాలకుడైన రావణ రాజుతో పోరాడాడని తెలిపారు. తిరిగి రాముడు వచ్చినప్పుడు, ఆ అయోధ్య ప్రజలు ఆయనను స్వాగతించారని, అతని విజయాన్ని జరుపుకోవడానికి ప్రతీకగా దీపాలు వెలిగించారనేది చరిత్ర చెబు తుందని స్పష్టం చేశారు. అప్పటినుండి చెడుపై మంచి విజయాన్ని ప్రకటించడాన్ని దీపావళి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. దీపాల కాంతుల వలె తెలంగాణలోనూ ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మనలో అజ్ఞాన అంధకారాన్ని తొలగించి చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతన ఉత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బానసంచ పేల్చే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ ఝరాసంగం న్యాల కల్, మొగుడం పల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, రవీందర్, సంజీవరెడ్డి,, కేతకీ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటా రెడ్డి నాయకులు,, నామా రవి కిరణ్, తంజిమ్,గుండప్ప విజయ్ కుమార్, శివన్న, యాకూబ్, పెద్ద గొల్ల నారాయణ, ప్రభు పటేల్, చెన్న రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాచణ్ణ స్వామి ఆలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

-సంగారెడ్డి జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ భవానీ చంద్ర



జహీరాబాద్, నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బిడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లాలో శనివారం కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ భవానీ చంద్ర కి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభం స్వాగతం పలుకుతూ స్వామి వారికి రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకు మార్చన నిర్వహించడం జరిగింది. ఆలయ మండపంలో గల నందీశ్వరుని విగ్రహం వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయం ప్రశాంత వాతావరణం. లో గలదు అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధి కారి శివరుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు దయానంద్, శ్రీపాల్ అర్చకులు గ్రామ పెద్దలు రాచన్న రమేష్ సంజీవు తదితరులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన టైటాన్స్ బెంగళూర్‌పై 38-35తో గెలుపు



నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ :

ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ మూడో విజయం సాధించింది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 38-35తో బెంగళూర్ బుల్స్‌పై గెలుపొందింది. తెలుగు టైటాన్స్ ఆటగాళ్లు పవన్ సెహ్రావత్ (14 పాయింట్లు), ఆశీష్ నర్వాల్ (6 పాయింట్లు), అజిత్ పవార్ (5 పాయింట్లు), విజరు మాలిక్ (5 పాయింట్లు) అదరగొట్టారు. బెంగళూర్ బుల్స్ తరఫున ఆల్‌రౌండర్లు పంకజ్ (9 పాయింట్లు), నితిన్ రావల్ (7 పాయింట్లు), రెయిడర్ అజింక్య పవార్ (9 పాయింట్లు) రాణించారు. తెలుగు టైటాన్స్‌కు ఇది ఆరు మ్యాచుల్లో మూడో విజయం కాగా.. బెంగళూర్ బుల్స్‌కు ఆరు మ్యాచుల్లో ఇది ఐదో పరాజయం కావటం గమనార్హం. ఈ విజయంతో తెలుగు టైటాన్స్ పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. రెయిడర్ పవన్ సెహ్రావత్ సీజన్లో అత్యధిక రెయిడ్ పాయింట్లు (65) సాధించిన ఆటగాడిగా నిలిచాడు. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్‌పై పట్నా పైరేట్స్ 42-37తో విజయం సాధించింది.

# మరో ఐదుగురు బాక్సర్ల సిల్వర్ షో

-అండర్-19 ప్రపంచ చాంపియన్‌షిప్స్



నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ :

అండర్-19 ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో టీమ్ ఇండియా యువ బాక్సర్లు పతకాల పంట పండిస్తున్నారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఓ పసిడి సహా ఐదు పతకాలు భారత్ సొంతం చేసుకుంది. మహిళల 75 కేజీల విభాగంలో కృష్ణ వర్మ అదరగొట్టింది. 5-0తో ఏకపక్ష విజయం సాధించింది. ఫైనల్లో జర్మనీ బాక్సర్ సిమోన్ లెరికను కృష్ణ వర్మ చిత్తు చేసింది. మహిళల 48 కేజీల విభాగంలో చంచల్ చౌదరి, 57 కేజీల విభాగంలో అంజలి కుమారి సింగ్, 60 కేజీల విభాగంలో ఆకాంక్ష సహా మెన్స్ 75 కేజీల విభాగంలో రాహుల్ ఫైనల్స్‌లో పోటీపడినా సిల్వర్ మెడల్స్‌తో సరిపెట్టుకున్నారు. అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)కు ప్రత్యామ్నాయంగా ఏర్పాటైన వరల్డ్ బాక్సింగ్ (డబ్ల్యూబీ) నిర్వహించిన తొలి టోర్నమెంట్‌లోనే భారత్ ఆరు పతకాలు సాధించింది.

# పట్టువదలని విక్రమార్కుడు సీఎం రేవంత్ రెడ్డి









-అత్యంత ప్రతిష్టాత్మకంగా కులగణన

-సమున్నత న్యాయం కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

-జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

మెదక్ (ప్రజాజ్యోతి )

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా సమగ్ర కుల గణన ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ స్పష్టం చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సమగ్ర కుల గణన స్థితిగతులను ఉద్దేశించి మెదక్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఉద్యోగ రంగాలలో సమున్నత స్థానం కల్పించాలనే కృత నిశ్చయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రభుత్వం కుల గననను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు . రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేసి తీరుతామని ముందడుగు వేశారన్నారు. ఈ కులగనలతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీ లోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ అధికార ప్రతినిధి రామచందర్,రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుప్రభాత రావు, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మెదక్ మున్సిపల్ చెర్మెన్ చెంద్రపాల్, మహిపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగాధర్, మెదక్ ,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు,కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రశేఖర్, లక్ష్మీకాంతం ల పదవీ విరమణ



అందోల్, నవంబర్02 (ప్రజాజ్యోతి):

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జోగిపేటకు చెందిన స్టాఫ్ అసిస్టెంట్ ఆర్. చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీకాంతం ల పదవి విరమణ కార్యక్రమం శనివారం సంగారెడ్డిలోని బ్యాంకు ఆవరణ లో ఘనంగా నిర్వహించారు. బ్యాంకు సీఈఓ శ్రీనివాస్, జిఎం లు వెంకటేష్, జనార్ధన్, డీజీఎం లు విశ్వేశ్వర్, శ్రీనివాస్, అక్సాన్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, జోగిపేట కురుమ సంఘం అధ్యక్షులు బిర్ల శంకర్, ఉన్ని సంఘం డైరెక్టర్ మాసవోని లక్ష్మణ్ లతోపాటు బ్యాంకు స్టాఫ్, యూనియన్ నాయకులు పదవీ విరమణ పొందిన సందర్భంగా చంద్రశేఖర్ లక్ష్మీకాంతం లను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు మూఢనమ్మకాలను వీడనాడాలి

-శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుంబిగించాలి

-దొంగ స్వాములు,భూత వైద్యులు ప్రజలను నిలువు దోపిడీ

-సైన్స్ మ్యాజిక్ షోలో దాగి ఉన్న రహస్యాల వివరణ

-సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

విద్యార్థులు విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలను వీడనాడాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పలేటి నరేష్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం సైన్స్ మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ఉప్పలేటి నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను వీడి ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుంబిగించాలన్నారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దొంగ స్వాములు,భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దయ్యాలు భూతాలు మంత్రాల పేరుతో ఆర్థికంగా,సామాజికంగా ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారని స్పష్టం చేశారు.విద్యార్థులు ఏది నిజం,ఏది అపోహ అనే వాస్తవాన్ని గ్రహించి శాస్త్రీయ సమాజా నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.అనంతరం మాంత్రికులు,భూత వైద్యుల మోసపూరిత కుట్రల వెనుక దాగి ఉన్న సైన్స్-మ్యాజిక్ షో రహస్యాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్,ఏఎస్ఐ కృష్ణ,ఇన్చార్జి ప్రిన్సిపాల్ మమత,పోలీస్ సిబ్బంది మోహన్,గోపాల్,ప్రణతి, శ్రీకాంత్ పద్యపక బృందం తదితరులు పాల్గొన్నారు.ది

## పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ యువకుడు మృతి



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

యువకుడు పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నక్క రఘుపతి (32) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చుట్టూ తిరిగిన ప్రయోజనం లేక కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక బుధవారము మధ్యాహ్నం సమయంలో తన వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు.నిశ్చల స్థితిలో పడి ఉన్న రఘుపతిని గమనించిన తన సోదరుడు చికిత్స నిమిత్తం సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు.శుక్రవారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తల్లి నక్క చంద్రకళ ఫిర్యాదులో తెలిపింది. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**-రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం**

**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**-రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ ఎం నాగేష్,, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.




## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి బాధ్యతల స్వీకరణకు భారీగా తరలిరావాలి

**-కాంగ్రెస్ యువ నాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్తా**

కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 2



మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన చిలుముల సుహాసిని రెడ్డి ఈనెల 4న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. చైర్ పర్సన్ గా నియమించి పది రోజులు దాటుతున్న అధికారికంగా బాధ్యతలు తీసుకోలేదు. ఈనెల4న మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండలం తో పాటు నియోజకవర్గం నుంచి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా కోరారు.ం

## కల్టివేటరే మృత్యువుగా

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కల్టివేటర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బడంపేట్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బడంపేట్ గ్రామ భాజపా బూత్ అధ్యక్షులు కొమురయ్య మృతి చెందిన విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ భాజపా ఎంపీ రఘునందన్ రావు శనివారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మృతదేహాన్ని పరిశీలించారు.కొమురయ్యను హత్య చేసి ఉంటారని కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేయడంతో సిసి ఫుటేజ్ ద్వారా పూర్తి విచారణ జరపాలని రఘునందన్ రావు అన్నారు.ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురలీధర్ యాదవ్, వాల్దస్ మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కౌన్సిలర్ యాదగిరి,సంఘసాని సురేష్, అరవింద్,భరత్,వెంకట రమణారావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఆనంద కేళి



జహీరాబాద్, నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గంలో సంక్షేమ వసతి గృహాలు మరియు సంక్షేమ గురుకులాల విద్యార్థులకు సంబంధించి డైట్ మరియు కాస్మెటిక్ ఛార్జిలను రెట్టింపు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సంబంధిత అధికారులు మరియు విద్యార్థులు సంతోష సాగరంలో మునిగి తేలారు. దీని ద్వారా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా దాదాపు 25 వేల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ఇట్టి విషయమై మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల ఝరాసంగం (దిగ్వాల్ ) లో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీశ్వర్ రెడ్డి, సహ ప్రధానోపాధ్యా యులు రమేష్, మరియు ఉపాధ్యాయ బృందం సమక్షంలో విద్యార్థులంతా కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. ఇట్టి విజయం కొరకు కృషి చేసినటువంటి పై అధికారులకు ధన్య వాదాలు తెలిపారు. మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన

**-ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్**



నారాయణఖేడ్ నవంబర్ 2(ప్రజాజ్యోతి)

నారాయణఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల్ తొర్నల్ గ్రామానికి చెందిన గూడురు ధనరాజ్ తండ్రి ఘళప్ప గుండె చికిత్స అత్యవసర నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఆదేశల మేరకు సీఎం సహాయనిది నుండి మంజూరైనా 3 లక్షల ఎల్వోసీ చెక్కును ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ బాధితుడికి చెక్కు అందించి పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు. వారితో మల్లికార్జున్ పటేల్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, సంగమేశ్ పటేల్, మాజీ సర్పంచ్ శ్రీను, అశ్వక్, ఖలేద్ తదితరులు కలరు,

## కెనరా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తీసుకున్న 11 ఏళ్ల బాలుడు

జహీరాబాద్ , నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )




నియోజకవర్గ ఝరాసంఘం మండలంలోని కెనరా బ్యాంకులో సేవింగ్స్ కాదా తీసుకున్న మాలి పటేల్ సరజ్ తేజ s/o రజినిప్రియ సంతోష్ పటేల్. ఖాతాకు అవసరమైన పత్రాలు మరియు సంతకం ఇచ్చిన రెండు రోజుల్లోనే ఖాతా తెరిచి పాస్ బుక్ మరియు ఎటిఎం ఇచ్చినందుకు మేనేజర్ సైదులు ఆఫీసర్ సిద్ధార్ కి ధన్యవాదాలు తెలుపుతూ మరెన్నో మెరుగైన సేవలు అందించాలని కోరుకున్నాడు.

# సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన నీలంమధు ముదిరాజ్ ను ఘనంగా సన్మానించిన





**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**సంగారెడ్డి , నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవనము నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎం.పి. కంటెస్టెడ్ అభ్యర్థి మరియు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ అయిన నీలం మధు ముదిరాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు వారి కుల బందువులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ఇంటింటి సర్వేకు మన ప్రభుత్వం 56 కాలమ్స్ నకు సంబంధించిన వివరాలను పొందుపరిచిందని, వాటికి కచ్చితంగా మన మందరం సమాధానం ఇస్తూ ఇట్టి సర్వేను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్య విషయ ఏమంటే ముదిరాజ్ బంధువులందరూ తమ పేరుపక్కన ముదిరాజ్ అని వివరంగా రాయించాలని , అప్పుడే మన రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య కచ్చితంగా తెలుస్తుందని పులిమామిడి రాజు విజ్ఞప్తి చేశారు. దీని ప్రకారంగానే మనకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో ముదిరాజులకు రిజర్వేషన్ లభిస్తుందని తెలియపరిచారు. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి సర్వేకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తదుపరి ఇంత చక్కటి బీసీ కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకుగాను సి.ఎం రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబంధించిన ముదిరాజులు మాజీ కౌన్సిలర్ పట్నం సుభాష్, నల్ల శంకర్, రఘు, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, తిర్మల్, జనార్ధన్, కోత్లాపూర్ శ్రీనివాస్, రామ కృష్ణ, రాములు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

**-దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**-ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల షెడ్యూల్ ప్రకటించాలి**

**-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్**

**సంగారెడ్డి , నవంబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి సరిగ్గా లేదని దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంలో విఫలం అవుతున్నారని అన్నారు దళితుల సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు ప్రధానమంత్రి మోడీ చెప్పే ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని అన్నారు రాజ్యాంగం రిజర్వేషన్ల రక్షణ లౌకిక ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిందని ప్రభుత్వం వచ్చి ఏడాది దగ్గరికి వస్తున్న హామీ హామలు మొదలు కాలేదని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల



రూపాయలు ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపాధి కల్పనకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు రాబోవు కాలంలో దళితుల సమగ్ర అభివృద్ధి కోసం సంఘం తరఫున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ మల్లేశం రాజు జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాసు జిల్లా కమిటీ సభ్యులు దత్తు జయరాం ప్రవీణ్ మహేష్ నరేష్ మహేష్ నాయకులు నాగరాజు ఆనంద్ దశరథ్ రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాస్మెటిక్స్ చార్జీలు పెంచి నందులకు గాను సి ఎం రేవంత్ రెడ్డికి కృ తజ్ఞతలు తెలియ జేసిన

**-ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం**

**సంగారెడ్డి , నవంబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి మండలం కొత్తాపూర్ గ్రామంలో గల శ్రీ మహాత్మా జ్యోతి బాయ్ పూలే బీసి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాల బాలికల గురుకుల పాఠశాల యందు చదివే విద్యార్థులకు దీపావళి కానుకగా తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రతి నెల అందజేసే కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పెంచినందులకు గాను కోత్లాపూర్ విలేజ్ గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేసి సి.ఎం. గారికి విద్యార్థుల పక్షాన అధ్యాపక బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి మహేశ్వరి, అధ్యాపక బృందం అన్నపూర్ణ, హిమబిందు, అపర్ణ, మునియమ్మ మునీశ్వరి , స్వరూప,, స్వప్న, అంబిక మరియు బాల బాలికలు పాల్గొన్నారు.



## పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఎస్ .ఎన్.డి.పి నాలా స్లప్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 40లక్షల మంజూరు అయిన సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం కౌసల్య కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ , అంజి బాబు, వేణు గోపాల్ రెడ్డి, గంగా , మోహన్ రావు, మరియు తదితరులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో తరలిరావడం

**-సమయం సరిపోక చాలామందికి చూడలేకపోయామని తెలిపారు.**

**-మరో 10 రోజుల్లో ఈ వైద్య శిబిరం మళ్లీ నిర్వహిస్తామని తెలియజేసిన....ట్రస్టు చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి )**

ఎస్పీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇకనుండి దశలవారీగా బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆ ట్రస్టు చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో శనివారం ఎస్ పి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సొంటి రెడ్డి పున్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా కుత్బుల్లాపూర్ వివిధ ప్రాంతాల నుండి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనుభవజ్ఞులైన వైద్యులచే 250 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. చూపు మందగించిన వారికి కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ మన శరీర అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి కళ్ళు అని, నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా చిన్న నుండి పెద్దవారి వరకు చాలామందికి చూపు మందగించిందన్నారు. పేద మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకొని

## ఎంతో నియమ నిష్ఠలతో మాలలు ధరించి శబరిమల పాదయాత్ర విజయవంతం చేయాలి

**నందిగామ, నవంబర్ 02(ప్రజాజ్యోతి):**



అయ్యప్ప స్వాములు ఎంతో నియమ నిష్ఠలతో మాలలు ధరించి నందిగామ మండల కేంద్రం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల పాదయాత్ర విజయవంతం కావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. 5వ సారి పాదయాత్ర చేస్తున్న స్వాములు అంజి యాదవ్, రవి, శేఖర్, అక్షయ్, అరుణ్, శేఖర్, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, కొత్తూరు వీరమోని దేవేందర్, జ్ఞానేశ్వర్, సితార తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**నందిగామ, నవంబర్ 02(ప్రజాజ్యోతి):**

విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉమ్మడి మండలాలు నందిగామ కొత్తూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కొత్తూరు వారి ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలు ఉన్న ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కొత్తూరు విద్యుత్ కేంద్రానికి పిర్యాది చేయాలని ఒక ప్రకటనలో ఏడీ రవీంద

## రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి



**కేశంపేట నవంబర్ 2 ప్రజా జ్యోతి**

కొత్తూరు మండలం కోడిచెర్ల తండాకు చెందిన నేనావత్ రవి నాయక్ 21 నేనవత్ రాకేష్ 18 వీళ్ళిద్దరూ అన్నదమ్ములు కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటి పని మీద కల్వకుర్తి వెళ్తుండగా కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ సమీపంలో గల బ్రిడ్జి దగ్గర తలకొండపల్లి నుండి పలుగురాయితో వస్తున్న టిప్పర్ లోడ్ బండి నెంబర్ T S 07UF0969 గల టిప్పర్ ఢీకొని ఇద్దరు అన్న తమ్ముడు అక్కడికక్కడే మృతి చందడంతో విషయం తెలుసుకున్న సిఐ నరహరి ఎస్సై రాజకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు ఈ విషయమై తండ్రి బలరాం నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారుర్ తెలిపారు.



# అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి








**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి**

**-తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష**

**సంగారెడ్డి , నవంబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, ప్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, తాలు, తప్ప పేరుతో రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపుకలెక్టర్ మాధురి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పలు ఆహ్వానాలు, వినతులు

**-కైలాష్ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. యాదయ్య,జనరల్ సెక్రటరీ సుబ్బారావు మరియు సభ్యులు కమిటీ నెంబర్స్ పాల్గొని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి)**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన



పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

# పోషకాలు లేని అక్షయపాత్ర ఆహారం





**– రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ**

**– సొంత నిధులతో దేవుని ఎర్రవల్లి ఉన్నత పాఠశాలలో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు.**

**చేవెళ్ల నవంబర్ 2(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. దేవుని ఎర్రవల్లి గ్రామంలో శనివారం ఉచిత మధ్యాహ్న భోజన0ఏర్పాటు చేశారు. ఈ ఉచిత భోజన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్షయపాత్ర భోజనంలో పోషకాలు లేవన్నారు. దూర ప్రాంతాలలో ఉదయం వండిన అన్నం పాఠశాలలకు మధ్యాహ్నం సరఫరా చేస్తున్నారన్నారు. భోజనం రుచికరంగా లేదని అన్నంలో పోషకాలు లేవని సల్లారిన అన్నం విద్యార్థులు ఇష్టంగా తినడం లేదన్నారు. విద్యార్థులు అనారోగ్యం భారిన పడకూడదని పల్లె విద్యార్థులకు మంచి భోజనం అందించాలనే సంకల్పంతో స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలోచించి ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఉపాధ్యక్షులు కరికే శ్రీనివాస్ , గ్రామస్తులు బేగరి అరుణ్ కుమార్, సామ విటల్ రెడ్డి, షింపుల మల్ రెడ్డి, కరిక మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, జంగయ్య గౌడ్, సామ రాజిరెడ్డి, ఎదురె రమేష్, బుచ్చయ్య గౌడ్, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీ పాల్,రాజు , ప్రధానోపాధ్యాయులు రాములు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# హైడ్రా డిప్యూటీ కలెక్టర్ మాదాపూర్ లో పర్యటన

**–సిపిఎం నాయకులు శోభన్**

**శేరిలింగంపల్లి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ లోని 41/14 సర్వే నంబర్లు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్,సిపిఎం నాయకులు శోభన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోరుతూ వివరాలు తెలపగా తమ శాఖ నుండి చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఏ విధంగా జరుగుతుందో డిప్యూటీ కలెక్టర్ కు వివరించిన సిపిఎం జోన్ కార్యదర్శి చల్లా శోభన్ జోన్ సభ్యులు కొంగరి కృష్ణ సీతారామయ్య మాణిక్యం వరుణ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి మండలం పరిధిలోని ఖానా మెట్ విలేజ్ లో 41/14 సర్వే నంబర్లు మొత్తం 250 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం వివిధ సంస్థలకు కేటాయించింది అని తెలిపిన సిపిఎం శోభన్ సుమారుగా 70 ఎకరాల భూమి ఇంకా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ అనేక పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వ భూములనే లక్ష్యంగా చేసుకుంటూ ప్రైవేటు సర్వేనెంబర్లు వేసి 41/14లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిచ్చిన



సిపిఎం నాయకులు..గతంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటున్న సిపిఎం నాయకులు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషన్ సభ్యులు ఈరోజు పర్యటించడం తమ పోరాటానికి బలాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు.హైడ్రా పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రభుత్వ భూముల రక్షణ కోసం హైడ్రాకు తమ పార్టీ వైపు నుండి సంపూర్ణ సహకారం ఉంటుందన్న సిపిఎం నాయకులు శోభన్.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**కేశంపేట నవంబర్ 2 ప్రజా జ్యోతి**

గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కేశంపేట సిఐ నరహరి హెచ్చరించారు. శనివారం పై అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలో ని కేశంపేట, వేముల నర్వ, కొత్తపేట గ్రామాల్లోస్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ప్రజలకు సూచించారు .గ్రామాలలో అనుమతి లేకుండా కిరాణా షాపులలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న నలుగురిపై ఎక్సైజ్ కేసులు పెట్టినట్లు తెలిపారు. హొటల్లు,కిరాణా షాపులలో సోదాలు



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# చందానగర్ అన్నపూర్ణ ఎంక్లేవ్ సదరు సమ్మేళనం లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దీపావళి పర్వదినంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎనక్లేవ్ కాలనీ లో జరిగిన సదర్ సమ్మేళనంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జనార్దన్ రెడ్డి నాగరాజు, అక్బర్ ఖాన్,ఉదయ్, రాహుల్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చైర్మెన్ మధు యాష్కి కలిసిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ ముదిరాజ్ గోపాల్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు సుబ్బురు సందీప్ కుమార్ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వారి నివాసంలో శాలువాతో సన్మానించడం జరిగింది దీపావళి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ఆ అష్టలక్ష్మిలను కోరుకోవడం జరిగిందని అన్నారు.

# భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలన

**–కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



హయత్ నగర్ డివిజన్ లోని శారదా నగర్ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారు సూచించారు, అదేవిధంగా కాలనివాసులకి పైప్ లైన్ నిర్మాణ పనులు పూరతైనా వెంటనే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని అధికారులకి వారు తెలపడం జరిగింది. ఈ పరిశీలనలో జలమండలి మేనేజర్ వాహిని సూపర్వైజర్ బాలు నాయక్ కాలనీవాసులు నర్సింహా రావు యాదగిరి ,బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గణన సన్నాహక సమావేశం

**-మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి )**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కేవీర్ గార్డెన్స్ కొంపల్లి నందు నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సమగ్రహ ఇంటింటి సర్వే కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు పాత్రలై కార్యక్రమన్ని విజయవంతం చేస్తూ కుల గనన ప్రతి ఇంటికి కుల గనన సర్వే నిర్వహించి అధికారులకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గణన సర్వే లో ప్రతి ఒక్కరు పాత్రులై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయల్సిందిగా కోరుతున్నాము ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరియు జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ ,డాక్టర్ జి. వి. వెన్నెల , డిసిసి అధ్యక్షులు కే. యమ్ ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, మరియు జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, న్ స్ యూ ఐ నాయకులు, ఐ. న్. టీ.యూ.సి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం

**కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :**



కార్తీక మాసం సందర్భంగా శనివారం కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా ఆలయ ఫౌండర్, కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వరరావు, ఎల్ రాజు, శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు 14 సంవత్సరాల నుండి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వాములకు అన్న వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఈనెల నవంబర్ 2 తేదీ నుండి జనవరి 5 వరకు స్వాములకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్ల శంకర్, ఆడబాల షణ్ముఖ, గడ్డం వీర, వెంకట్, సూర్య, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి







**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**-బస్తాకు 40 కిలోల కంటే ఎక్కువ తక్కువ వెయ్యొద్దు.**

**-ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ.**

**-సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి**

**-రైతులు ధాన్యం తూర్పార పట్టేలా చర్యలు చేపట్టాలి**

**-రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్**

**సంగారెడ్డి , నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.

పఠాన్ చెర్వు మండలం ,బిచ్చు గూడ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి పరిశీలించారు. కొనుకోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులకు క్రమసంఖ్య ప్రకారం నమోదుచేసుకుని ద్వారాగా తూకం వేయాలని కొనుకోలు కేంద్రాల ఇన్ ఛార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్ లను ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించేలా రైతులకు అవగాహన చేయాలన్నారు . ధాన్యం విక్రయించిన రైతులకు వివరాలు ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా' అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని వివరాలు కేంద్రం ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు . రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే సరిచేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఒక బస్తాకి 40 కేజీలకన్నా ఎక్కువ తూకం వేయవద్దని ఆదేశించారు .ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. మాయిశ్చర్ 17 లోపు వుండేలా చర్యలు తీసుకోవాలని , తాలు తప్ప, రాళ్ళూ,రప్పలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి కోత హార్వెస్టర్ ల వేగం (ఆర్పీఎం) 18 కన్నా ఎక్కువ వేగంతో వరి కోత పనులు నిర్వహించాలని రైతులకు సూచించారు . అంతకు ముందు కలెక్టరేట్ సమావేశమందిరంలో వ్యవసాయశాఖ , పౌరసరఫరాలశాఖ, సహకార శాఖ ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లా లో కొనుకోలుకేద్రాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు . కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ , పి డి. డి ఆర్ డి ఏ జ్యోతి, కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**



రాయికోడ్ మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను శనివారం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. మండలంలోని రాయికోడ్, పంపాడు, నగ్వార్, ఇటికేపల్లి, కంజమాల్ పుర్, మాటూర్ మరియు తదితర గ్రామాల్లో పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, మృతుల వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విట్టల్, మాజీ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, యూత్ అధ్యక్షులు అంజి, మల్లేశం, సంగమేశ్వర్ పాటిల్, హనుమంతరావు, కాశి బసవరాజు, మల్లు పటేల్, అబేద్ అలీ, కిష్టారెడ్డి, అంజయ్య, ప్రవీణ్, సంగమేశ్వర్,రాజు, సల్లు బాయ్, అరీఫ్, రవి, గోపాల్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజలంతా భక్తి భావాన్ని అలవర్చుకోవాలి





ప్రజా జ్యోతి నవంబర్ 02

తలకొండపల్లి)ప్రజలు భక్తి భావాన్ని అలవర్చుకుని దైవ కార్యాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు.శనివారం ఎమ్మెల్యే తలకొండపల్లి మండలంలో పర్యటించారు.తలకొండపల్లి మండలం రాంపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పొల్యూషన్ బోర్డ్ సభ్యులు, పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ లు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నూతన కమిటీ చైర్మన్ పవణ్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరై పాల్గొన్నారు. దేవాలయ శాఖ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి పాలకమండలి సభ్యులను ప్రమాణం చేయించారు. దేవాలయ అభివృద్ధిలో ప్రజలంతా పాలుపంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూతన దేవాలయ పాలక వర్గాన్ని, ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో స్నేహలత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు శ్రీనివాసచారి, కృష్ణారెడ్డి, కృష్ణ, నర్సింలు గౌడ్,

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన మహా ప్రసాద వితరణకు 60 వేయిల రూపాయలు

**-జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్, సహారా రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు 55 రోజుల నిత్య అన్నదాన మహాప్రసాద వితరణ కార్యక్రమానికి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యప్రియ గురుస్వామి, అయ్యప్ప స్వాములతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిత్య మహా అన్నదాన ప్రసాద వితరణ కొరకు అక్షరాల 60 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.ప్రజలు ఎవరైనా పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కొరకు మీ శక్తి కొద్ది ధన రూపేనా, వివిధ రకాల రూపకంగా విరాళాలు ఇవ్వొచ్చని పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాలుగా ప్రసన్న ప్రియ భక్త సమాజం కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం నిత్య అన్నదాన మహా ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, అయ్యప్ప స్వాములకు వారు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని



వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో హిందుత్వం ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా, హిందూ దేవుళ్ళ పై జరుగుతున్న దాడులను ఖండించే విధంగా, హిందువులు ఐక్యంగా ఉండే విధంగా అయ్యప్ప స్వామి పూజలు అయ్యేటప్పుడు ప్రజలను మోటివేట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు, అయ్యప్ప స్వాములు, విరాళాలు ఇచ్చిన దాతలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయమే బీసి కులగణన

**-బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుంది...**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కులగణన పక్రియపై సూచనలు సలహాల పై సన్నాహక సమావేశం కొంపల్లి లోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చెల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కులగణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 2011లో



కులగణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కులగణన జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ... యాదవుల దీర్ఘకాలిక కళను నెరవేర్చింది...

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**



కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో కొరమ్స్ సదర్ సయ్యటా ఆధ్వర్యంలో, మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై సదరు ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్ టియుసి నాయకులు నరసింహయాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వేంకటేష్, పెద్ద ఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు.ద

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. బల్మూరు వెంకట్ జన్మదినం సందర్భంగా ఆయనను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జవహర్ బల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వ కలిసి పూలబుకే అందించి, శాలువాతో సత్కరించి, కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరసింహారావు

యాచారం, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):




యాచారం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నరసింహారావు మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలకపాత్ర వహిస్తున్నారని ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చే విదంగా విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఇక్కడ సీఐగా పనిచేసిన శంకర్ కుమార్ మహేశ్వరం ట్రాఫిక్ సిఐ గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మహేశ్వరం ట్రాఫిక్ సిఐ గా పనిచేసిన నరసింహారావు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

# అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జి తో కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరపాలి

-తర్వాతే జేఎన్టీయూ హైదరాబాద్ కి కొత్త విసి ని నియమకం చెయ్యాలి.

-ధర్మారపు శ్రీకాంత్

కూకట్ పల్లి, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :




రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని టెక్నికల్ యూనివర్సిటీ మాజీ విసి అవినీతి పైన విచారణకు ఆదేశించినట్టు వస్తున్న వార్తలను మేము స్వాగతిస్తున్నామని, హర్షిస్తున్నామనీ ధర్మారపు శ్రీకాంత్ అన్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరపు శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టమైన ఉస్మానియా యూనివర్శిటీకి సీనియర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ ఉపకులపతిగా వచ్చారని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమత్రి విద్యార్థుల పట్ల, అవినీతి రహిత యూనివర్సిటీలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో అర్థమౌతుందని, అలాగే బుర్రా వెంకటేషం లాంటి నిబద్ధత గల ఐఏఎస్ ఆఫీసర్ కి ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు ఇచ్చి విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేస్తున్నా ప్రక్షాళన చాలా గొప్పగా ఉందిని అన్నారు. గతంలో జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ రద్దు చేసి కొత్తది ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ఇప్పుడు అవినీతి పై విచారణకు ఆదేశించడం ఇదంతా చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థలో పెను మార్పులను తీసుకొస్తాడనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. అలాగే ఈ విచారణను నిష్పక్షపాతంగా చెయ్యాలని కోరుతున్నామని, వేరే ప్రముఖ విశ్వవిద్యాలయం నుండి జేఎన్టీయూ హైదరాబాద్ లోకి వచ్చి, పేద విద్యార్థులకు మెరుగైన వసతులకొరకు ప్రభుత్వం అందించే నిధులను సైతం మింగేసిన అతన్ని అందులోని అనుచర ఆచార్యుల బాగోతం కూడా బయట పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యాసంస్థలకు ఐఎఫ్ పి ఎస్ కోసం జీరో కాస్ట్ ఈఎంఐ పథకం

– స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్

Standard Capital Markets Limited

సోమాజిగూడ,నవంబర్2(ప్రజాజ్యోతి) :

ప్రముఖ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్ బి ఎఫ్ సి) అయిన స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ అన్‌లిస్ట్, అన్‌రేటెడ్, రిడీమబుల్ ఎన్ సి డి ను ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా జారీ చేయడానికి సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల, విద్యాసంస్థలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్ పి ఎస్) కోసం జీరో కాస్ట్ ఈఎంఐ పథకాన్ని ప్రకటించిందన్నారు. ఇది పాఠశాలల్లో అధ్యాపనను ఆధునీకరించడంలో ముందడుగు వేస్తుందని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు టెక్నాలజీ ఆధారిత అనుభవం అందిస్తోందని అన్నారు. ఐఎఫ్ పి ల ద్వారా తరగతుల యొక్క ఆధునికీకరణతో పాటు, పాఠశాలలు చాక్, మార్కర్లు వంటి వనరుల ఖర్చు తగ్గించుకోవచ్చని, చాక్ పొడి కారణంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు శ్వాస సంబంధిత సమస్యలు తక్కువ అవుతాయన్నారు. గ్లోబల్ ఆస్త్మా రిపోర్ట్ ప్రకారం, భారతదేశంలో 6% పిల్లలు ఆస్త్మాతో బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం కారణంగా ఇలాంటివి మరింత పెరుగుతాయి. డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశంలో డిజిటల్ లెర్నింగ్ పెరుగుతోంది. 2025 కల్లా భారతీయ ఎడ్యుటెక్ మార్కెట్ 10.4 డాలర్ బిలియన్ వరకు చేరుతుందని అంచనా అని అన్నారు.

# కేసరిగిరి క్షేత్ర శ్రీ భవాని రామలిగేశ్వరస్వామి సేవలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్





కీసర. నవంబర్.02(ప్రజా జ్యోతి)

తెలంగాణ సుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని కార్తీక మాసం ప్రారంభోత్సవ సందర్భంగా మల్కాజ్ గిరి ఎం పీ ఈటెల రాజేందర్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఎం పీ ని ఆశీర్వచనం ఇచ్చి శాలువాతో సన్మానించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి, మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, చినింగని సుధాకర్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, నక్క కిషోర్ గౌడ్, కోల బాలరాజు యాదవ్, నల్ల వెంకట్ రెడ్డి, ఏలూరి సత్యనారాయణ, మెట్టు మహేందర్ యాదవ్, గోసుల శ్రీనివాస్, వుట్కూరి పవన్ గౌడ్, బండారు శ్రీనివాస్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజు, యంజాల రామక్రిష్ణ గౌడ్, గూడూరు నవీన్ రెడ్డి, నల్ల నారాయణ్ రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

# పుల్కల్ మండల కేంద్రంలో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంగారెడ్డి జిల్లా.. ప్రజా జ్యోతి.నవంబర్2.



పుల్కల్ మండల కేంద్రంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం శనివారం ప్రారంభించడం జరిగింది రైతులు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాలలో అమ్మి లబ్ధి పొందాలని ప్రైవేట్ గా అమ్మి మోసపోకూడదని రైతులకు తెలిపారు ప్రతి రైతుకు మేలు జరిగేటట్టు డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎట్టి శ్రీనివాస్ , మ్యాతరి శ్రీనివాస్ , మాజీ ఉపసర్పంచ్ కల్లపల్లి నరసింహులు, యువజన సంఘాల మండల అధ్యక్షుడు బోయిని దామోదర్ , రైతులు కిష్టయ్య, రమేష్ , తుమ్మలపల్లి హనుమంతు, వీరేశం, శ్రీనివాస్ దప్పురు పాండయ్య తదితర గ్రామ రైతులు.పోషణ గారి ప్రభు. బెస్త బాలు.పాల్గొన్నారు.

# డిడబ్ల్యూఓ, డీసీపీఓ, సీడబ్ల్యూసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమీషర్ నిర్మాలా కాంతి వేస్లీకి అనాధల అధ్యక్షులు వెంకటయ్య విజ్ఞప్తి**

**ముషీరాబాద్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :**

ఇటీవల భువనగిరి జిల్లలో అనాధ బాలికలకు రక్షణ కల్పించాల్సిన బాలసాదన్ లోనే పదేండ్ల అనాధ బాలికపై లైంగిక దాడి సంఘటపై విచారణ చేయించి డీడబ్ల్యూఓ, డీసీపీవో, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమీషర్ నిర్మాలా కాంతి వేస్లీకి విజ్ఞప్తి చేసినట్లు అంజలీ తెలంగాణ అనాధ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. ఆ నిర్లక్ష్యపు అధికారులపై పోలీస్ కేసు పెట్టి రిమాండ్ చేసి సర్వీస్ నుండి లైఫ్ టైం రిమూవ్ చేయాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు కమిషనర్ కాంతి వేస్లీ స్పందించి త్వరలో చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారని తెలిపారు. వెంకటయ్య మాట్లాడుతూ అత్యాచార ఘటనపై డీసీపీవోకు సిబ్బంది సమాచారం అందించినప్పటికీ డీసీపీవో సంబంధిత వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టకపోగా ఈ విషయాన్నీ ఎవరికైనా చెపితే అందరి ఉద్యోగాలు పోతాయని, ఉద్యోగులని బెదిరించినట్లు తెలిసిందన్నారు. అధిగాక బాలికను వలిగొండలోని ప్రవేటు అనాధశ్రామానికి తరలించిట్లు గాతంలో పత్రికల్లో వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారులు ప్రవేటులో అనాధలపై ఇలాంటి సంఘటనలు జరిగితే ప్రభుత్వం రక్షణ కల్పించాలి కానీ అక్కడ ప్రభుత్వం అధికారులు ప్రభుత్వం పరిధిలో లైంగిక దాడి జరిగితే చర్యలు తీసుకొనేది పోయి అట్టి విషయాన్ని గొప్యంగా ఉంచాలని డీసీపీఓ, డీడబ్ల్యూఓ, సీడబ్ల్యూసీ కమిటీస్ అనాధల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు క్లియర్ అర్థం అవుతుందన్నారు. భువనగిరి జిల్లలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు అనాధల హక్కుల కాలరాయడమే కాకుండా అనాధలపై లైంగిక దాడులు చేయించి వారి జీవితాలని సర్వ నాశనం చేయడానికి ఉన్నట్లు ఉందని మండిపడ్డారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, సెక్రటరీ, కమీషనర్ నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్ర మొత్తంలో




డీడబ్ల్యూఓలు డీసీపీవోలు, సీడబ్ల్యూసీ లు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కొన్ని జిల్లలో వాళ్లు చైల్డ్ మ్యారేజీలు ఎక్కడ జరుగుతున్నాయో తెలుసుకొని వెంటనే పోయి వారిని బెదిరించి అవినీతి చేస్తున్నారని చాలాచోట్లా విమర్శలు వస్తున్నాయన్నారు. వారికీ అవినీతిపై వున్న ఆలోచన అనాధలకు న్యాయం చేయడంలో ఏమాత్రం లేదన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా స్పెషల్ రక్షణ కల్పించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహిస్తే అన్ని సంఘాలతో మాట్లాడి పెద్దెత్తున ఉద్యమలు చేస్తామని హెచ్చరించారు. సంక్షేమ రాజ్యాంగంలో న్యాయం చేయకుండా అవినికి పాల్పడి ముర్ఖులకు సహకరిస్తున్నారని అన్నారు. ఇకపై మొండిగా వ్యవహారిస్తే అధికారులను ఆఫీస్ లోకి కూడా రానివ్వమని హెచ్చరించారు. న్యాయం చేయనప్పుడు తక్షణమే వారి ఉద్యోగాలకు రాజీనామా చేయాలన్నారు. ఇలా జీవితాలు నాశనం చేసే ఉద్యోగాలు చేయొద్దని తీవ్రంగా హెచ్చరించారు.

## గొంటి కుమార్ చౌదరి యాదవ్ అధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**ముషీరాబాద్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ రాష్ట్రంలోనే మెట్ట మొదటి సారిగా సదర్ ఉత్సవంలో నరకాసుర వధ గొంటి కుమార్ చౌదరి యాదవ్ అధ్వర్యంలో శనివారం అమీర్ పేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, సినీ నటి కరాటే కళ్యాణి, నటుడు శ్రీకరణ్, చికోటి ప్రవీణ్ తదితర ప్రముఖులు గా విచ్చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం కమిటీ సభ్యులైన గెంటి విక్రమ్ యాదవ్, ముచ్చర సత్య నారాయణ యాదవ్, అయిలయ్య యాదవ్, కుందేళ్ళ అర్జున్ యాదవ్, మారమోని శ్రశైలం యాదవ్, రాహుల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదర్ ఉత్సవాన్ని దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘట్కేసర్ లో యువతిపై అత్యాచారం

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**ఘట్కేసర్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటచేసుకుంది. కృష్ణ మార్ట్ లో పని చేసే యువతిని నెల రోజుల క్రితం బలవంతంగా అత్యాచారానికి పల్పడ్డారని బాధితురాలు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. సిఐ పి.పరుశురాం తెలిపిన వివరాల ప్రకారం బషీర్(38) అనే యువకుడు నెల రోజుల క్రితం కృష్ణ మార్ట్ లో పని చేసే యువతిని అత్యాచారం చేసి విషయం బయట పెడితే చంపుతానని బెదిరించడంతో భయపడిన యువతి ఎవరికి చెప్పలేక లోలోపల మానసికంగా కృంగిపోయింది. మూడు రోజుల క్రితం పనిచేసే చోట కళ్ళుతిరిగి పడిపోయింది. గర్భవతి అయ్యిందేమో అని సందేహపడి తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయండి

**- చేవెళ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉరెంట ప్రవీణ్ కుమార్**

**చేవెళ్ల నవంబర్ 02(ప్రజా జ్యోతి):**



మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉరెంట ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఉరెంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ధర్మ యుద్ధ మహాసభను నవంబర్ 6 వ తేదీన తుక్కుగూడలోని శ్రీకాళహస్తి ఫంక్షన్ హాల్లో ఉదయం 10:30 కు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగల ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధర్మ యుద్ధమాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు సభను విజయవంతం చేయడానికి కార్యాచరణ చేపట్టాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం లో ప్రతి మండలం నుండి మాదిగల అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన తెలిపారు.ఛ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం



**చేవెళ్ల నవంబర్ 02(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ...స్వతంత్ర్య భారతదేశం తొలి ఉప ప్రధానిగా, ఉక్కు మనిషిగా, ధృడమైన సంకల్పంతో స్వతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించి సామాజిక, రాజకీయ నాయకుడిగా దేశ సమగ్రత, సమైక్యతకు మార్గ నిర్దేకులుగా నిలిచి దాదాపు 565 సంస్థానాలను విలీనం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. మహనీయుని జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం 2014 నుండి జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమేష్ బాబు కవిత విద్యార్థులచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.